క్లుప్తంగా

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్యాంబాబు

సీతంపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్యాంబాబును ఎఫ్‌ఏసీగా నియమించారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈయన తాడేపల్లిగూడెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేసి బదిలీపై పాలకొండకు వచ్చారు. ఇక్కడ ఎఫ్‌ఏసీ ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు.

అపరిచితులపై ప్రత్యేక దృష్టి : సీఐ


సీఐ సత్యనారాయణ

గుమ్మలక్ష్మీపురం: గ్రామాల్లో సంచరించే అపరిచిత వ్యక్తులపై దృష్టి సారించాలని, వారిలో అనుమానితులెవరైనా ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఎల్విన్‌పేట సీఐ సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఎల్విన్‌పేట, గుమ్మలక్ష్మీపురం గ్రామాల్లో చిన్న చిన్న దొంగతనాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దాన్నే దృష్టిలో ఉంచుకొని తమ సిబ్బందిచే ప్రత్యేక గస్తీ నిర్వహించడంతో పాటు రాత్రి వేళల్లో పెట్రోలింగ్ కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అపరిచిత, అనుమానిత వ్యక్తులెవరైనా కనిపిస్తే 97049 58869 ఫోన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

వలంటీర్లు గుర్తింపు తేవాలి


వలంటీర్లకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ

భామిని: ప్రజా సేవకులుగా నియమించబడిన వలంటీర్లు ప్రభుత్వానికి పేరు తేవాలని ఎంపీపీ తోట శాంతికుమారి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు తోట సింహాచలం అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో చిన్నదిమిలి, తాలాడ గ్రామాల్లో నియమించబడిన నూతన వలంటీర్లకు నియామక పత్రాలు మంగళవారం అందజేశారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలన్నారు. ప్రజల మెప్పు పొందాలన్నారు. వైస్ ఎంపీపీ బి.ధర్మారావు, ఎంపీడీఓ జి.చంద్రరావు, జేఏ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు నగదు సాయం

కొమరాడ: మండలంలోని విక్రంపురం గ్రామానికి చెందిన కళింగి సాయిప్రసాద్ జ్ఞాపకార్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థులకు జిల్లా డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షుడు కళింగి మల్లేశ్వరరావు రూ.10వేలు నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు సాయం చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకే ఈ సాయం చేస్తున్నట్టు పేర్కొన్నారు.

ఊరటనిచ్చిన వర్షం


భామినిలో కురుస్తున్న వర్షం

భామిని: వేసవిని తలపించేలా ఉక్కపోతతో అల్లాడుతున్న జనాలకు మంగళవారం కురిసిన వర్షం ఊరట కలిగించింది. కొద్ది రోజులుగా వానలు లేక ఎండలు తట్టుకోలేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు కురిసిన వర్షం ఉపశమనమిచ్చింది.


వీరఘట్టం: జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ, పోలీసులు, రెవెన్యూ అధికారులు


సీతంపేట: బాలికల ఆశ్రమ పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న హెచ్ఎం లిల్లీరాణి


గరుగుబిల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా పండుగలో పాల్గొన్న ఎంపీపీ రామారావు, అధికారులు


కొమరాడ: తహసీల్దార్ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ రాధాకృష్ణమూర్తి


భామిని: స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న తహసీల్దార్ అప్పారావు, ఇతర అధికారులు

త్యాగధనుల ఫలితమే స్వాతంత్ర్యం

- ఎమ్మెల్యే కళావతి
- గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట
- ఐటీడీఏలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

సీతంపేట: ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర్యమని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. ఐటీడీఏలోని ఎస్‌ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, అందుకనుగుణంగా విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు. గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. అందరం కలసికట్టుగా పని చేసి అభివృద్ధిని సాధిద్దామన్నారు. రాష్ట్రంలోని అభివృద్ధి, సంక్షేమ పథకాలను పక్క రాష్ట్రాలు గమనిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి, ఏపీఓ రోసిరెడ్డి, డీడీ శ్రీనివాసరావు, డిప్యూటీ ఈఓ ఎ.లిల్లీ రాణి, ఏటీడబ్ల్యూఓ మంగవేణి, ఏఎంఓ కోటిబాబు, పీహెచ్‌ఓ గణేష్, పీఏఓ హరికృష్ణ, జీసీసీ డీఎం సంధ్యారాణి, తహసీల్దార్ ఎస్.నరసింహమూర్తి, ఎంపీపీ బి.ఆదినారాయణ, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎస్.లక్ష్మి, వైస్ ఎంపీపీ కుండంగి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.


సీతంపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కళావతి, పక్కన స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు, ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి


వీరఘట్టం: 500 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ చేస్తున్న వీరఘట్టం గాయిత్రీ కళాశాల విద్యార్థులు


పాలకొండ: మాజీ సైనిక ఉద్యోగుల సంఘం కార్యాలయం వద్ద జెండా ఎగుర వేస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్

ఐటీడీఏలో..

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలో ప్రాజెక్టు అధికారి కల్పనాకుమారి జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


కొమరాడ: ఎంపీడీఓ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీడీఓ మల్లికార్జునరావు


పాలకొండ: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ సోమేశ్వరరావు


సీతంపేట: నృత్యాలు చేస్తున్న హడ్డుబంగి బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు


కురుపాం: జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో జెండాను ఎగురవేస్తున్న న్యాయమూర్తి డి.సౌజన్య


కురుపాం: తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న తహసీల్దార్ రమేష్‌కుమార్


పాలకొండ: జాతీయ జెండా ఎగురవేస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమర్


కురుపాం: ఎంపీడీఓ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ శివరామప్ప


గుమ్మలక్ష్మీపురం: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ కుంబురుక దీనమయ్య తదితరులు


సీతంపేట: పతకావిష్కరణ చేస్తున్న పీఓ కల్పనాకుమారి

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

సీతంపేట: సీతంపేట ఐటీడీఏ పరిధిలో ఉత్తమ సేవలు అందించిన 198 మంది అధికారులు, ఉద్యోగులకు ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కల్పనాకుమారి ప్రశంసా పత్రాలను మంగళవారం అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ సెక్టోరియల్ అధికారులు ఆయా శాఖల్లో పని చేస్తున్న సిబ్బందిని ఎంపిక చేసి ప్రశంసా పత్రాలు అందజేశారు.


ఎ.నీలకంఠరావు, సీతంపేట ఎస్ఐ


పి.సూర్యకుమారి, ప్రిన్సిపాల్, గిరిజన గురుకుల జూనియర్ బాలికల కళాశాల


ఎస్.నరసింహమూర్తి, తహసీల్దార్, సీతంపేట


వై.సతీష్‌కుమార్, డీపీఓ, ఐటీడీఏ


ఎమ్మెల్యే కళావతి, పీఓ కల్పనాకుమారి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న జీసీసీ డీఎం సంధ్యారాణి


మంగవేణి, ఏటీడబ్ల్యూఓ, సీతంపేట


హరికృష్ణ, పీఏఓ, ఐటీడీఏ


రవికుమార్, 108 అంబులెన్స్


మోహన్‌గోపాల్, జేఈ, సీతంపేట


వెంకటరమణ, వైటీసీ మేనేజర్

గ్రామ సచివాలయం ఉద్యోగుల సంఘం ఎన్నిక


గ్రామ సచివాలయం ఉద్యోగుల సంఘం నూతన కమిటీ

గుమ్మలక్ష్మీపురం: మండల గ్రామ సచివాలయం ఉద్యోగుల సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ మేరకు స్థానిక బీఎస్‌ఆర్ కళింగ వైశ్య కల్యాణ మండపం వద్ద మంగళవారం గ్రామ సచివాలయం ఉద్యోగులంతా సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గ్రామ సచివాలయం ఉద్యోగుల సంఘం మండల ప్రెసిడెంట్‌గా నిమ్మక మహేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్‌గా అల్లక లక్ష్మి, జనరల్ సెక్రటరీగా ఆరిక నరేష్, జాయింట్ సెక్రటరీగా కోలక బలరాం, ట్రెజరర్‌గా బాబూరావు, ఆర్గనైజర్ సెక్రటరీగా రామచంద్రారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కె.విజయ్, విజయ, దేవ్‌కుమార్, సురేష్, సంపత్, నిఖిల్, కృష్ణ, విజయ్‌శ్రీలక్ష్మి, రమేష్‌ను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఉద్యోగుల ఐక్యతకు, సంక్షేమానికి కృషి చేస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు.

నేల తల్లిని రక్షించుకుందాం...

పాలకొండ రూరల్: భావితరాలకు మేలు చేకూర్చేలా ప్రతి ఒక్కరూ పుడమితల్లిని కాపాడాలని సర్పంచ్ గవర రాజశేఖర్ అన్నారు. మంగళవారం నా మట్టి – నా దేశం కార్యక్రమం అన్నవరం గ్రామంలో చేపట్టారు. ఈ సందర్భంగా వసుధకు వందనంలో భాగంగా పంచాయతీ పరిధిలో, స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారి వి.కమలనాథ్‌తో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నేల తల్లిని కాపాడుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు మేలు చేద్దామన్నారు. విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా పుడమిని కాపాడుకుందాం అంటూ ప్రతిజ్ఞ చేసారు. కార్యక్రమాల్లో ఉపాధి ఈసీ పద్మజ, గవర ప్రసాద్‌రావు, సచివాలయ, ఉపాధి సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.


పీహెచ్‌సీలో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, వైద్యులు

నాయీబ్రాహ్మణులకు జేసీ ప్రభాకరరెడ్డి క్షమాపణలు చెప్పాలి

కురుపాం: తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకరరెడ్డి నాయీబ్రాహ్మణులకు క్షమాపణలను చెప్పాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.టి.దుర్గారావు, సంఘ సభ్యులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో మంగళవారం ఆ సంఘ సభ్యులు సమావేశమై విలేకరులతో మాట్లాడారు. గత నెల 30న ఓ చానల్ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణులను కులం పేరుతో జేసీ దూషించటం జరిగిందన్నారు. దీని ద్వారా లక్షలాది నాయీబ్రాహ్మణుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల రక్షణ కోసం జీఓ 50 ను తీసుకొచ్చిందని ఈ జీఓ ప్రకారం దివాకరరెడ్డిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సి.హెచ్.గౌరీశ్వరరావు, అలుగోలు సాయి తదితరులు పాల్గొన్నారు.

42 మందిపై కేసు

సీతంపేట: మండలంలోని బిల్లమడ గ్రామ పరిధిలో వెంకటపతిరాజు జిరాయితీ భూమిలో అక్రమంగా చొరబడి పాకలు వేసిన వాటిని రెవెన్యూ సిబ్బంది నిర్మూలించడానికి వెళ్తే విధులు నిర్వహించనీయకుండా ఆక్రమణదారులు అడ్డుపడడంతో 42 మందిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ బి.నీలకంఠరావు తెలిపారు. ఆ భూముల్లో ఎటువంటి ఆక్రమణలు చేయకూడదని, ఆ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉన్నా.. ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లఘించినట్టు తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

నేత్ర వైద్య శిబిరం రేపు

పాలకొండ రూరల్: మండలంలోని తుమరాడ గ్రామంలో శివాలయం ప్రాంగణంలో ఈ నెల 17న గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. హోలీక్రాస్ ఎన్‌జీఓ, శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి, జిల్లా అంధత్వ నివారణా సంస్థ సంయుక్తంగా ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నవారు పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు మంగళవారం కోరారు. డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా అవసరమైన శస్త్ర చికిత్సలు, కంటి అద్దాలు అందించనున్నట్టు తెలిపారు.